


11న అప్రెంటిస్ షిప్ మేళా

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: ప్రభుత్వ, ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణాసంస్థలో పాస్ అయిన విద్యార్థుల కొరకు తిరుపతి జిల్లా ప్రతిష్టాత్మకమైన గుర్తింపు పొందిన పరిశ్రమలలో అప్రెంటిస్ కల్పించబడునని ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి తెలిపారు. ప్రధానమంత్రి ఇచ్చిన స్కిల్ ఇండియా మేకిన్ ఇండియా పిలుపు మేరకు స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంట్రప్రెన్యూర్ షిప్ వారి ఆధ్వర్యంలో తిరుపతిలోని ప్రభుత్వ ఐటిఐలో ప్రైమ్ మినిస్టర్ నేషనల్ అప్రెంటిస్ ఈనెల 11వ తేదీ ఉదయం 10 గంటలకు జరుగుతుందని తెలిపారు. ఈ అప్రెంటీస్ షిప్ గురించి కంపెనీల ఆధ్వర్యంలో అవగాహన కల్పించనున్నట్లు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్, కన్వీనర్ సి.గంగాధరం మంగళవారం తెలిపారు. ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాల కొరకు 9441647174, 95337 17170 సంప్రదించాలని తెలిపారు.

బడికి పంపితే పెన్షన్ కట్..!

- అంగన్వాడీ కార్యకర్త లక్ష్యంగా
- మన్నవరంలో రాజకీయ వేధింపులు

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి

ఎవరైనా తమ పిల్లలను బుద్ధిగా బడికి పంపాలని కోరుకుంటారు. అదే విషయాన్ని ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు వల్లె వేస్తుంటారు. అయితే శ్రీకాళహస్తి మండలంలోని మన్నవరం గ్రామంలో అందుకు విరుద్ధంగా పిల్లలు బడికి పంపొద్దన్న వింత వాదాన్ని అక్కడి రాజకీయ నేతలు తెరపైకి తెచ్చారు. మా ఆదేశాలను కాదని పిల్లల్ని అంగన్వాడీ బడికి పంపితే పెన్షన్ కట్ చేస్తామని బెదిరింపులకు దిగుతున్నారు. ఇదంతా మన్నవరం అంగన్వాడీ కార్యకర్త గాయత్రిని లక్ష్యంగా చేసుకొని స్థానిక అధికారపార్టీ నేతలు చేస్తున్న కుట్రలుగా ప్రజలు చెప్పుకుంటున్నారు. ఈ కుట్రలో భాగంగానే ఈనెల 31వ తేదీన వెంకట చెంచయ్యకు అందాల్సిన పెన్షన్ను అక్కడి అధికారులు ఆపేయడం గమనార్హం. వివరాల్లోకి పోతే.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని స్కీమ్ వర్కర్లపై రాజకీయ వేధింపులు మొదలయ్యాయి. పలువురు స్కీం వర్కర్లపై వైసిపి కి అనుకూలంగా పనిచేశారన్న ఆరోపణలు ఉన్న నేపథ్యంలో వారిని తొలగించి ఆ స్థానాల్లో తమ కార్యకర్తలను నియమించుకోవాలన్న దురాశ అధికార పార్టీ నేతల్లో కలిగింది. అనుకున్నదే తడవుగా వారిని ఉద్యోగాల్లో నుంచి తొలగించేందుకు ఉన్నతాధికారుల సాయంతో రాజకీయ వేధింపులు మొదలుపెట్టారు. మంచిగా మాట వినకుంటే తప్పుడు ఫిర్యాదులు పెట్టి సస్పెండ్ చేసేందుకు రంగం సిద్ధం చేశారు. ఈ క్రమంలోనే మన్నవరం అంగన్వాడీ కార్యకర్త గాయత్రి పై అధికార పార్టీ రాజకీయం కక్ష కట్టింది. ఎలాగోలా తొలగించాలని తప్పుడు ఫిర్యాదులు చేశారు. రాజకీయ వేధింపులు తాళలేని గాయత్రి ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలైంది. ఆమెకు సిఐటియు అండగా నిలబడడంతో కాస్తంత ఊరట లభించింది. అయితే ఎలాగైనా గాయత్రికి చెక్ పెట్టాలని అధికార పార్టీ నేతలు కొత్త స్కెచ్ వేశారు. మన్నవరం అంగన్వాడీ స్కూలుకు 14 మంది ప్రీస్కూల్ విద్యార్థులు వెళుతుండగా, అందులో ఎనిమిది మందికి టీహెచ్ఆర్ కింద నేరుగా పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. ఆరు మంది విద్యార్థులు మాత్రమే అంగన్వాడి బడికి వస్తున్నారు. అయితే వీరిని కూడా బడికి పోనికుండా చేస్తే గాయత్రి పై వేటు వేయచ్చని నాయకులు భావించారు. ఆ నేతల ఒత్తిళ్లకు తలొగ్గి నలుగురు పిల్లలను బడికి పంపకుండా తల్లిదండ్రులు నిలిపేశారు. ఇద్దరు మాత్రమే వస్తుండగా వారిలో ఒక విద్యార్థి తాత చెంచయ్యకు రాష్ట్ర ప్రభుత్వం చర్మకారుల పెన్షన్ను అందిస్తోంది. దీంతో మీ మనమరాలు బడికి పంపితే నీకు పెన్షన్ ఇవ్వమనీ, కాదంటే వెంటనే రాకుండా చేస్తామంటూ ఆ నేతలు హెచ్చరించారు. అయినా చెంచయ్య తన మనవడిని అంగన్వాడి స్కూల్కు పంపడంతో ఈనెల 31న అందాల్సిన చర్మకారుల పెన్షన్ను ఇవ్వకుండా అధికారులు మొహం చాటేశారు. ఇదేంటి..!! ఇదెక్కడి న్యాయం..!! నా పెన్షన్ నాకు ఇవ్వండి అని పంచాయతీ కార్యదర్శితో చెంచయ్య మొత్తుకున్నా పట్టించుకోని పరిస్థితి. ఈ విషయంపై ఎంపీడీవోను వివరణ కోరగా చెంచయ్యకు పెన్షన్ అందేలా చర్యలు చేపడతామని హామీ ఇవ్వడం గమనార్హం.


చెంచయ్య


ప్రభుత్వం మారినా..

అంగన్వాడీల కష్టాలు తీరలేదు

ప్రధాన కార్యదర్శి సుబ్బరావమ్మ

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడినా అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కావడంలో తీవ్రమైన నిర్లక్ష్యం కొనసాగుతూనే ఉందని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్రప్రధాన కార్యదర్శి కే.సుబ్బరావమ్మ ఆరోపించారు. ఐదేళ్ల జగన్మోహన్రెడ్డి పాలనలో అంగన్వాడీలు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొన్నారని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెట్టిన షరతులన్నింటిని యధాతథంగా అమలు చేస్తూ అంగన్వాడీల సమస్యలు పెరగడానికి కారకులయ్యారని ఆమె ఆరోపించారు. అంగన్వాడీ కేంద్రాలను విలీనం చేయాలని కేంద్ర ప్రభుత్వం సూచించడం, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం తలూపడం చూస్తుంటే అంగన్వాడీల కష్టాలు పెరుగుతాయన్న ఆందోళన వెంటాడుతున్నదని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనా కాలంలో 42 రోజులు పాటు అలుపెరగని సమ్మె చేపట్టిన అంగన్వాడీలకు వేతనాలు పెంచే విషయంలో నూతన ప్రభుత్వ వైఖరి ఇప్పటివరకు వెల్లడించకపోవడం ఏ రకంగా సమంజసమని ప్రశ్నించారు. తాము ఉద్యమంలో ఉన్నప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్లు పలుమార్లు తమకు మద్దతు ప్రకటించారని, తమ కోర్కెలు న్యాయమైనవని చెప్పారని, అధికారంలోకి వచ్చి నెలలు కావస్తున్నా కనీసం మాట మాత్రంగా నైనా తమతో చర్చించడానికి పూనుకోలేదని సుబ్బారావమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఐసిడిఎస్ విభాగానికి నిధుల కోత కోసిందని, ఈ కారణంగా మరింత సంక్షోభం ఏర్పడుతుందని అన్నారు. పెరిగిన ధరల కారణంగా తీవ్రమైన ఇబ్బందులను అంగన్వాడీలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సెప్టెంబర్ నెలలో రాష్ట్రస్థాయి సదస్సు విజయవాడలో నిర్వహిస్తున్నామని, ఆ సదస్సులో భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలను రూపొందించి నిర్ణయాలు ప్రకటిస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్లు స్పందించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు కేవిఎన్ ప్రసాదరావు, జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.వాణిశ్రీ, అధ్యక్షురాలు పద్మలీల, నాగరాజమ్మ, ధనమ్మ, రాజేశ్వరి స్వరూపరాణి, మంజుల, ప్రభావతి, శ్యామల, ఇంద్రాణి, మునికుమారి, రేవతి, సౌజన్య పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న అంగన్వాడీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బారావమ్మ

ప్రణాళికలను రూపొందించండి: కలెక్టర్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నాయని, కాలుష్య రహిత పర్యావరణహిత ఇంధన వినియోగం కొరకు సౌరవిద్యుత్ ఉత్పత్తిని చేపట్టి వినియోగంలోనికి తీసుకువచ్చే విస్తృత ప్రణాళికలను రూపొందించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఆదేశించారు. మంగళవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సౌరవిద్యుత్ ఉత్పత్తి వినియోగంపై నెడ్ క్యాప్ డెవలప్మెంట్ అధికారి దిలీప్ కుమార్రెడ్డితో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సౌర విద్యుత్తు ఉత్పత్తిని ప్రోత్సహించేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలను తీసుకువచ్చిందని ఇందులో భాగంగా పిఎం సూర్య ఘర్ముఫ్త్ బిజిలి యోజన పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. ఈ పథకంను జిల్లాలో అమలుపరచడానికి ఏడుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఏడుగురు సభ్యులతో కూడిన కమిటీలో జిల్లా కలెక్టర్ చైర్పర్సన్గా ఆరుగురు మెంబర్లుగా జిల్లా పరిషత్ సిఈఓ, లీడ్ బ్యాంక్ మేనేజర్, సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్పిడిసిఎల్, జిల్లా అధికారి నెడ్ క్యాప్, ఇతర సిబ్బందితో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. సదరు కమిటీ పీ.ఎం. సూర్యఘర్ ముఫ్తీ బిజిలి యోజన అమలును పర్యవేక్షిస్తుందని తెలిపారు. ఈ పథకం ద్వారా గృహ వినియోగదారులు స్వయంగా తామే తమ ఇంటిపై భాగంలో సౌర విద్యుత్ తయారు చేసుకునే మరియు వినియోగించుకునే వెసులుబాటును కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీ కల్పిస్తూ ప్రోత్సహిస్తోందని తెలిపారు. అందుకు ఆసక్తి గలవారు దరఖాస్తును పిఎం సూర్యఘర్ పోర్టల్లో అప్లై చేసుకోవాలని తెలిపారు. ఒక కిలో వాట్కు రూ.30వేలు, రెండు కిలో వాట్లకు రూ.60 వేలు, మూడు కిలో వాట్లు ఆ పైన యూనిట్లకు రూ.78వేలు కేంద్రం నుంచి సబ్సిడీ వినియోగదారుని ఖాతాలో నేరుగా జమ అవుతుందని తెలిపారు. 100కిలో వాట్లు పైబడిన ప్రభుత్వ కార్యాలయాలలో ఎన్వివిఎన్ నెడ్ క్యాప్ ఫేజ్-1లో సౌర విద్యుత్తు ప్లాంట్లు అమర్చడానికి సంబంధిత అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారని అన్నారు. మోడల్ సోలార్ విలేజ్ కోసం 5000 జనాభా ఉన్న 5 గ్రామాలను తీసుకొని వాటిని సోలార్ గ్రామాలుగా తీర్చిదిద్దే ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు.

ఇంటింటి సర్వే పక్కాగా చేయాలి

ప్రజాశక్తి- తిరుపతి టౌన్



ఓట్ల మార్పులు, చేర్పులు, తొలగింపు కోసం నిర్వహించే ఇంటింటి సర్వే పక్కాగా నిర్వహించాలని తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి ఎన్.మౌర్య అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. ఇంటింటి ఓటర్ల సర్వే నిర్వహణపై మంగళవారం కచ్చపి ఆడిటోరియంలో సూపర్వైజర్లు, బూత్ లెవెల్ ఆఫీసర్లతో తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి ఎన్.మౌర్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారదర్శకమైన ఓటర్ జాబితా కోసం ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని అన్నారు. ఓటర్ల జాబితాలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి సంవత్సరం ఈ సమ్మరీ రివిషన్ నిర్వహిస్తామని అన్నారు. ఓటర్ల ఇంటింటి సర్వేకు 18రోజులు సమయం ఉందన్నారు. అరందరూ సమన్వయం చేసుకుని ప్రతి ఇంటికి వెళ్లి ఎవరైనా మరణించారా..? ఇల్లు మారారా..? అడ్రెస్స్ మార్పులు ఏమైనా ఉన్నాయా..? అని వివరాలు సేకరించాలన్నారు. కొత్త ఓటు నమోదు చేసుకునే వారికి 18 సంవత్సరాలు నిండి ఉండాలని, కొత్త ఓటర్ నమోదుకు సంబందించిన అన్ని ధ్రువపత్రాలు పరిశీలించాలన్నారు. డూప్లికేట్, షిఫ్టింగ్, మరణించిన ఓట్లలో చాలా జాగ్రత్త వ్యవహరించాలని అన్ని ధ్రువపత్రాలు క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. ఈ సర్వేని చాలా జాగ్రత్తగా చేయాలని, ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతే ఉన్నతాధికారుల దృష్టికి తేవాలని అన్నారు. ఈ సమ్మరీ రివిషన్లో ఏదైనా తప్పులు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, అర్బన్ తహశీల్దార్ బాగ్యలక్ష్మి ఉన్నారు.

వినాయక విగ్రహాలకు అనుమతి తప్పనిసరి: సీఐ

ప్రజాశక్తి- రేణిగుంట: వినాయక చవితి విగ్రహాలు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సింగిల్ విండో విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిందని రేణిగుంట అర్బన్ సీఐ శరత్ చంద్ర తెలిపారు. రేణిగుంట మండలంలో వినాయక చవితి ఉత్సవాలు సమీపిస్తున్న తరుణంలో ఉత్సవ మండపాలు పందిళ్లు ఏర్పాటు చేయాలంటే సింగిల్ విండో విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులో తీసుకొచ్చిందని అన్నారు. గతంలో వినాయక మండపం ఏర్పాటు కోసం ప్రజలు అగ్నిమాపక పురపాలకశాఖ, విద్యుత్శాఖ, పోలీస్ శాఖ నుంచి నిరభ్యంతర పత్రం తీసుకోవాల్సి ఉండేది అన్నారు. దీనికోసం ప్రజలు ఆయా శాఖల చుట్టూ తిరగవలసి వచ్చేదన్నారు. ప్రజల సౌకర్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ విండో క్లియరెన్స్ విధానం రూపొందించారన్నారు. ప్రజలు గణేష్ హట్ ఎస్ఏవి. నెట్ వెబ్సైట్లో గణేష్ మండపం ఏర్పాటు చేయదలచిన కమిటీ సభ్యుల వివరాలు, మండపం ఏర్పాటు చేయు ప్రదేశం, ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం ఎత్తు మండపం ఎత్తు, విగ్రహ ప్రతిష్ట ఏ రోజు జరుగుతుంది, నిమజ్జనం ఎక్కడ ఏ సమయంలో చేస్తారు, ఏ వాహనం ద్వారా నిమజ్జనం చేస్తారు వంటి వివరాలను నమోదు చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు రేణిగుంట పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓకి వెళ్తుందన్నారు. ఏర్పాట్లు పరిశీలించి సానుకూలంగా ఉంటే అనుమతికి అవసరమైన రుసుం వివరాలు తెలియజేస్తారన్నారు. అదనపు వివరాల కోసం రేణిగుంట అర్బన్ సీఐ సెల్ 9491074540, ఎస్సై సెల్ 9440796765 నంబర్లను సంప్రదించాలన్నారు.

'సింగిల్ విండో' ద్వారా అనుమతులు: కమిషనర్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: నగరంలో గణేశ మండప నిర్వహకులకు అన్ని అనుమతులు సింగిల్ విండో విధానం ద్వారా లభిస్తాయని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. మంగళవారం ఉదయం ఇందిరా మైదానంలోని ఉత్సవ కమిటీ కార్యాలయంలో గణేష్ మండప నిర్వాహకులకు సామూహిక నిమజ్జన మహోత్సవానికి చేయవలసిన ఏర్పాట్ల కొరకు ఇవ్వాల్సిన పోలీస్, మునిసిపల్, విద్యుత్, ఫైర్ శాఖలకు సంబంధించిన దరఖాస్తులను కమిషనర్ అందజేశారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వినాయక చవితి పండుగను వేడుకగా ప్రశాంతంగా నిర్వహించుకుందామని అన్నారు. ఇందుకు నగరపాలక సంస్థ పూర్తిగా సహకరిస్తుందని అన్నారు. మండప నిర్వాహకులు అందరూ పర్యావరణహితమైన మట్టితో చేసిన వినాయకుని ప్రతిష్టించాలని అన్నారు. పోలీస్, మునిసిపల్, విద్యుత్, ఫైర్ శాఖలకు సంబందించిన దరఖాస్తులను ఒకే చోట కూర్చుని అనుమతులు ఇచ్చే ఏకగవాక్షం (సింగిల్ విండో) విధానం ద్వారా దరఖాస్తులు పొందవచ్చునని అన్నారు. క్రమశిక్షణతో పండుగను చేసుకోవాలని, ఇందుకోసం ఉత్సవ కమిటీ చేస్తున్న కృషిని అభినందించారు. కమిటీ కన్వీనర్ సామాజిక శ్రీనివాస్ మాట్లాడుతూ నగరంలో పండుగను భక్తిపూరితంగా నిర్వహించుకుందామని, సినిమా పాటలు రికార్డు డ్యాన్సులు మత్తుపదార్థాలు లేకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, విద్యుత్ శాఖ డీఈ వాసురెడ్డి, ఈస్ట్ సిఐ మహేశ్వర్ రెడ్డి, ఉత్సవ కమిటీ ప్రతినిధులు మాంగాటి గోపాల్ రెడ్డి, ఆర్సి.మునికృష్ణ, వెంకటేష్, కరాటే శ్రీనివాస్, గుండాల గోపీనాథ్, ఆకుల సతీష్ పాల్గొన్నారు.


కానిస్టేబుల్, ఇద్దరు హోం గార్డులపై సస్పెన్షన్ వేటు

పోలీసులు చట్ట ప్రకారంగా నడుచుకోవాలి : హెచ్చరించిన జిల్లా ఎస్పీ

ప్రజాశక్తి- తిరుపతి టౌన్ : రేణిగుంట పోలీస్ స్టేషన్ పరిధి గురవరాజుపల్లి గ్రామంలో వీసా గడువు పూర్తి అయి కూడా అక్రమంగా భారతదేశంలో నివాసం ఉంటూ నకిలీ ఆధార్ కార్డు, పాన్ కార్డులను కలిగి ఉన్న చైనా జాతీయుడుపై 2021వ సంవత్సరంలో రేణిగుంట అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసి, జైలుకు పంపారు. గాజుల మండ్యం పోలీస్ స్టేషన్లో పోలీస్ కానిస్టేబుల్గా పనిచేస్తున్న పిసి 2035, కే.బాలాజీ ఈ కేసు విషయంలో చైనా జాతీయుడికి సహాయం చేస్తానని నమ్మబలికి, కేసుకు సంబంధించిన పోలీసు వివరాలను నిత్యం తెలియజేస్తూ, అతని నుంచి రూ.2 లక్షలను తీసుకున్నట్లు రుజువు కావడంతో వెంటనే క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సదరు కానిస్టేబుల్ బాలాజీను సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఉత్తర్వులు ఇచ్చారు. అలాగే రూరల్ పోలీస్స్టేషన్లో పనిచేస్తున్న హెచ్జి03, టి. గిరి అనే హోంగార్డు స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక, కంకర, ఇతర వస్తువులను రవాణా చేస్తున్న ట్రాక్టర్ల డ్రైవర్ల నుంచి లంచం, అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని తమ విచారణలో నిరూపణ అవడంతో జిల్లా ఎస్పీ క్రమశిక్షణ చర్యలలో భాగంగా సదరు హోంగార్డును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అలిపిరి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెచ్జి 348, కే.రాజ్కుమార్ అనే హోంగార్డు ఇతరుల మొబైల్ ఫోన్ నుంచి తనపై అధికారులకు అనధికారికంగా ఫోన్ కాల్ చేసి తన సహోదయోగులపై లేనిపోని ఆరోపణలు చేశారని తమ విచారణలో రుజువు అవడంతో జిల్లా ఎస్పీ క్రమశిక్షణ చర్యలలో భాగంగా సదరు హోంగార్డును విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. సస్పెండ్ అయిన సిబ్బందిపై సమగ్ర విచారణ జరిపి, తదుపరి శాఖాపరమైన చర్యలు తీసుకోనున్నారు. పోలీస్ శాఖలో ఎవరైనా సరే క్రమశిక్షణ వృత్తి నైపుణ్యం యొక్క అత్యున్నత ప్రమాణాలను నిర్వహించకపోతే ఉపేక్షించేది లేదని.. నలుగురిలో తప్పు చేసిన, నాలుగు గోడల మధ్య తప్పు చేసిన ఎవరు గమనించరని భ్రమపడకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలన్నారు. పోలీస్ శాఖ అంటే నిర్దిష్టమైన యూనిఫామ్ కలిగిన సేవ అని, ఎప్పుడూ ప్రజలకు జవాబుదారితనంగా ఉండాలన్నారు. ఎవరైనా పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగిస్తే ఉపేక్షించబోమని ఎంతటి వారిపైనైనా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ ఘాటుగా జిల్లా పోలీసులను హెచ్చరించారు.

పిల్లలు మెచ్చి ఇష్టంగా తినేలా భోజనం అందించాలి

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: పిల్లలు మెచ్చి ఇష్టంగా తినేలా డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం రుచికరంగా, శుచిగా ఉండేలా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మెనూ ఉండేలా బలవర్ధకమైన పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ జిల్లాలోని పలు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం తయారు చేసే వంట ఏజెన్సీలు, కుక్స్, అక్షయ పాత్ర, ఇస్కాన్, విద్యాశాఖ అధికారులు, ఎడ్యుకేషన్, వెల్ఫేర్ అసిస్టెంట్లు కొంతమందితో కలిసి వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడిభోజన పథకం అమలులో భాగంగా పిల్లలు మెచ్చి ఇష్టపడి తినేలా వారికి ఎంతో రుచికరంగా బలవర్ధకమైన ఆహారాన్ని ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందించాలని సూచించారు. స్థానికంగా సీజనల్గా అందుబాటులో ఉండే కూరగాయలతో, ఆకు కూరలతో పిల్లలు ఇష్టపడి తినేటువంటి ప్రభుత్వ నిర్దేశిత మెనూ మేరకు వంటకాలు చేస్తే బాగుంటుందని అన్నారు. ప్రభుత్వం నుండి పోషకాలు ఉన్న ఫోర్టిఫైడ్ రైస్ అందజేస్తున్నారని తెలిపారు. అక్షయ పాత్ర, ఇస్కాన్, పలువురు ఏజెన్సీలు, అధికారులు వర్క్ షాప్ లో పలు సూచనలు చేయగా వాటిని నోట్ చేసుకుని ప్రభుత్వానికి పరిశీలన కొరకు నివేదిస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి.శేఖర్, ఉప విద్యాశాఖ అధికారులు, అక్షయపాత్ర ప్రతినిధులు, ఇస్కాన్ ప్రతినిధులు పాల్గొన్నారు.


డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం చేయాలని ఆదేశిస్తున్న కలెక్టర్

దళితులకు ఇంటి స్థలాలు ఇవ్వండి: సిపిఎం



తహశీల్దార్కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి- కెవిబి పురం: మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన దళితులకు ఇంటి స్థలాలు ఇప్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, సత్యవేడు నియోజకవర్గం ఇన్ఛార్జి దాసరి జనార్థన్, మండల కార్యదర్శి నాగలాపురం నాగరాజుల తహశీల్దార్ దస్తగిరయ్యకి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ కొత్తూరులోని దళితులు, గిరిజనులు 28 మందికి ఇంటి స్థలాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తహశీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. గతంలో అనేక సందర్భాల్లో ఆందోళన చేసి తహశీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేసినందున అప్పటి తహశీల్దార్ ఆన్లైన్లో నమోదు చేసినా ఇంటి స్థలాలు మాత్రం ఇవ్వలేదని తెలిపారు. గత ఐదారు సంవత్సరాలుగా ఒకే కుటుంబంలో మూడు, నాలుగు కాపురాలు చేసుకుంటూ బాడుగుల ఇండ్లలో ఉంటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన తహశీల్దార్ విచారించి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వరలక్ష్మి, సుమలత, కే.మంగమ్మ, అంకమ్మ, కమలమ్మ, మస్తానయ్య, వసంతమ్మ, కవిత, సుబ్రమణ్యం, ప్రియా, నీలావతి పాల్గొన్నారు.

టిటిడి చీఫ్ ఇంజనీర్ను కలిసిన కాంట్రాక్టర్స్

ప్రజాశక్తి- తిరుపతి సిటీ : తిరుమల తిరుపతి దేవస్థానంలో చీఫ్ ఇంజనీర్గా బాధ్యతలు స్వీకరించిన టీవీ సత్యనారాయణను టిటిడి కాంట్రాక్టర్స్ ఘనంగా సత్కరించారు. కాంట్రాక్ట్ అసోసియేషన్ నాయకులు నరసింహారెడ్డి మాట్లాడుతూ సూపరింటెండెంట్ ఇంజనీర్గా బాధ్యతలు నిర్వహిస్తూ నేడు ప్రమోషన్తో చీఫ్ ఇంజనీర్గా ఉద్యోగోన్నతులు పొంది శ్రీవారిసేవలో ఉన్న సత్యనారాయణకి స్వామివారి ఆశీస్సులు కలగాలని, మరింత ఉన్నత ప్రాజెక్టులు నిర్వహించాలని అన్నారు. కాంట్రాక్టర్ శ్రీనివాస్ కుమార్ రెడ్డి, నరసింహ యాదవ్, శేషారెడ్డి, శంకర్ ఫ్లెక్సీ అధినేత, సూరిబాబు పాల్గొన్నారు.



రియల్ ఎస్టేట్ కబ్జాలను అరికట్టాలి: సిపిఎం



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : మున్సిపాలిటీలోని 21వ వార్డు చెర్లోపల్లి ఆది ఆంధ్రవాడ శాంతినగర్లో శ్మశానం స్థలం కబ్జా చేసిన రియల్ ఎస్టేట్లో వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్.వెంకటేష్, దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శిపై వై.నందయ్య ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు వందల సంవత్సరాలుగా చెర్లోపల్లి ఆది ఆంధ్రవాడ తూర్పుభాగంలో శ్మశానం ఏర్పాటు చేసుకొని ఆ గ్రామంలో చనిపోయిన వారిని అక్కడే ఖననం చేశారని తెలిపారు. అయితే ప్రస్తుతం రియల్ ఎస్టేట్ వ్యాపారులు శ్మశాన స్థలాన్ని కబ్జా చేసి వారి లాభల కోసం ప్లాట్స్ వేసి అమ్ముకుంటున్నారని ఆరోపించారు. శ్మశానం పైనే రోడ్డు వేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. శ్మశానాన్ని కబ్జా చేస్తే ఇకపై ఎక్కడ అంత్యక్రియలు జరుపుకోవాలని ప్రశ్నించారు. ఇకనైనా అధికారులు స్పందించి శ్మశాన స్థలంను రికార్డులకు ఎక్కించి హద్దులు ఏర్పాటు చేసి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ వెంకటేశ్వర్లుకి వినతిప్రతం అందజేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాగభూషణం, పి.మాతయ్య, పి.వెంకటేష్, బి.హరి, పి.సుధా పాల్గొన్నారు.

ఒప్పంద జీవోలు వెంటనే విడుదల చేయాలి



ప్రజాశక్తి- తొట్టంబేడు : ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం గత ప్రభుత్వ హయాంలో కుదిర్చిన ఒప్పంద జీవోలను వెంటనే విడుదల చేయాలని సిఐటియు అనుబంధ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కాసరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా యూనియన్ నాయకులు మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వాణి మాట్లాడుతూ 2024 ఫిబ్రవరి 9న అప్పటి వైసిపి ప్రభుత్వం ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రతినిధి వర్గంతో చర్చలు జరిపి జీఓలు సర్క్యులర్లు విడుదల చేసేందుకు ఒప్పందం చేసుకుందన్నారు. అయితే ఎన్నికలు రావడంతో జీవోలు, సర్కులర్లు అటకెక్కాయని వాపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలు కావస్తున్నా జీవోల సంగతి పక్కన పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే జీవోలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కలకత్తా అభయ ఘటనను ఉదహరిస్తూ మహిళల రక్షణకు ప్రత్యేక చట్టం తేవాలని కోరారు. మహిళా ఉద్యోగులు పనిచేసే చోట ఫిర్యాదుల పెట్టెను విధిగా ఉంచాలని సూచించారు. అనంతరం వైద్యాధికారికి వినత పత్రం అందజేశారు. ఆశా వర్కర్లు అంకమ్మ, పద్మ, నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగానికి పాల్పడితే చర్యలు తప్పవు: కలెక్టర్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: నిధుల దుర్వినియోగానికి పాల్పడితే చర్యలు తప్పవని, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ హెచ్చరించారు. డక్కిలి మండలం వెలుగు కార్యాలయంలోని డక్కిలి మండల సమాఖ్యలోని 27 గ్రామసంఘాలలో జరిగిన నిధుల దుర్వినియోగం రూ.1,05,68,405లపై విచారణ జరిపిన అనంతరం నిధుల దుర్వినియోగానికి పాల్పడిన సంబందిత సిబ్బంది 7 మందిపై తగు చర్యల నిమిత్తం ఉమ్మడి నెల్లూరు జిల్లా కలెక్టర్ వారికి లేఖ పంపడం జరిగినదని తెలిపారు. తప్పు చేస్తే ఎంతటి వారైనా, వారిపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అధికారులు, సిబ్బంది ఎవరూ కూడా ఇలాంటి చర్యలకు పాల్పడరాదని, అందరూ జాగ్రత్తగా ప్రజలకు అంకిత భావంతో తమ సేవలను అందించాలని సూచించారు.

పైప్‌లైన్ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

ప్రజాశక్తి-గూడూరు టౌన్: పట్టణ ప్రజలకు తాగునీరు అందించేందుకు వేములపాళ్యం వద్ద చేపడుతున్న వాటర్ పైప్‌లైన్ పనులను ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, కమిషనర్ వెంకటేశ్వర్లు మంగళవారం పరిశీలించారు. త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సిబ్బందికి సూచించారు.

రైతులు పంట నమోదు చేసుకోవాలి: ప్రసాద రావు



అధికారులతో సమీక్షిస్తున్న ప్రసాద రావు

ప్రజాశక్తి-యర్రావారిపాళ్యం: రైతులు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.ప్రసాద రావు తెలిపారు. మంగళవారం మండల రైతు సేవా కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 15లోపు ఈ పంట నమోదు పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆ తరువాత రైతు జయచంద్ర చేపట్టిన ప్రకృతి వ్యవసాయంని ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తిరుపతి ఎడిఎ మనోహర్ బాబు, డీఏవో హరిత, ఏవో ఖాదర్‌బాషా, హెచ్‌వో శివకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటరు పరిశీలనలో నిర్లక్ష్యం తగదు: తహశీల్దార్

ప్రజాశక్తి-రామచంద్రాపురం: ఓటరు పరిశీలనలో బీఎల్‌వోలు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని తహశీల్దార్ వెంకటరమణ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని నడవలూరు, నెన్నూరు హరిజనవాడ గ్రామాలలో ఇంటింటి ఓటర్ల పరిశీలన కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నిష్పక్షపాతంగా ఓటర్ల పరిశీలన చేసి, చనిపోయిన, వివాహమైన, డబుల్ ఎంట్రీలు, బోగస్ ఓట్లను కచ్చితంగా తొలగించాలని బిఎల్ఓలను ఆదేశించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వి.లక్ష్మీనారాయణ, వీఆర్వో వర్మ, బిఎల్‌వోలు పాల్గొన్నారు.

మత్తుకు బానిసలు కావొద్దు: ఎస్ఐ

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: యువత మత్తుకు బానిసలు కావొద్దు అని ఎస్ఐ విశ్వనాథ నాయుడు సూచించారు. మంగళవారం జెడ్పి ఉన్నత పాఠశాలలో డ్రగ్స్ అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నాగరాజు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి-గూడూరు టౌన్: పట్టణంలోని వీరభద్రుని ఆలయంలో దాతల సహకారంతో అన్నదానం చేపట్టారు. ఆలయ కమిటీ చైర్మన్ తుమ్మూరు మునిమోహన్ పర్యవేక్షించారు. దాతల సహకారం మరువలేనిదని అన్నారు. దాతలుగా మహేష్ కుమార్, శైలజ దంపతులు వ్యవహరించారు.

మహిళలకు చీరల పంపిణీ

ప్రజాశక్తి-గూడూరు టౌన్: పట్టణంలోని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో బాలాజీ నగర్‌లోని ప్రగతి ఆఫీస్ వద్ద రమేష్ బేకరీ అధినేత పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం 50 మంది నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సభ్యులు ధనుంజయ రెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, రామ్మోహన్ రావు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: ఏర్పేడు మండలంలోని చిందేపల్లి పంచాయతీలో మండల ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు జనసేన నాయకులు మంగళవారం విద్యా సామగ్రి పంపిణీ చేశారు. సోమవారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్సిళ్లు, పెన్నులు, జామెంట్రీ బాక్సులు అందించారు. నాయకులు ఉదయ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు క్రీడాపోటీలు

ప్రజాశక్తి-గూడూరు టౌన్: స్థానిక అల్లూరు ఆదిశేషారెడ్డి స్టేడియంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులకు మంగళవారం క్రీడా పోటీలు జరిగాయి. ఈ పోటీలను ఎంఈవోలు డి.సనత్ కుమార్, పి.కాంచన ప్రారంభించారు. ఉన్నత పాఠశాలల వ్యాయమ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు షాట్ పుట్, పరుగు పందేలు, లక్కీ కార్నర్, త్రో బాల్ మొదలైన పోటీలు జరిగాయి. ఈ పోటీలలో గెలుపొందిన వారికీ ఉపాధ్యాయ దినోత్సవం రోజున బహుమతులు ప్రదానం చేయనున్నట్లు వారు తెలిపారు.

స్వర్ణముఖి నది పొర్లు కట్టల పరిశీలన

ప్రజాశక్తి-కోట: మండలంలోని పుచ్చలపల్లి గ్రామం వద్ద స్వర్ణముఖి నది పొర్లు కట్టలను కోట మండల తహశీల్దార్ కే.జయ జయ రావు మంగళవారం పరిశీలించారు. అదేవిధంగా వాకాడు ఇరిగేషన్ శాఖ అధికారులతో పొర్లు కట్ట పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. తహశీల్దార్ వెంట వీఆర్వో కృష్ణ ఉన్నారు.

సంప్రదాయ హస్తకళల ప్రదర్శన

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో హోం సైన్స్ విభాగం సంప్రదాయ హస్తకళల ప్రదర్శనను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.నారాయణమ్మ ప్రారంభించారు. హస్తకళ ప్రదర్శనకు సంబంధించి విద్యార్థినులు సంప్రదాయ కళలైన ఫ్యాబ్రిక్ పెయింటింగ్, గ్లాస్ పెయింటింగ్, క్లే వర్క్, పేస్టల్ ఆర్ట్, డైయింగ్, లిప్పాన్ ఆర్ట్, టౌన్ జోర్ పెయింటింగ్, కళంకారీ పెయింటింగ్ మొదలైన కళని ఆధునిక పద్ధతులలో ఫెవిక్రిల్ రంగులను ఉపయోగించి వివిధ రకాల వస్తువుల్ని తయారు చేశారు. అధ్యాపకులు పాల్గొన్నారు.

మాధవమాల కొయ్య బొమ్మల గుర్తింపునకు అధ్యయనం



ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: ఏర్పేడు మండలంలోని మాధవమాల కొయ్య బొమ్మలు భౌగోళిక గుర్తింపునకు అధ్యయనం చేయడానికి గ్రామంలోని బాలాజీ వుడ్ కార్వింగ్ సంస్థను మంగళవారం జిఐ అధికారులు శుభజిత్ సాహా, శ్రీవత్సలు సందర్శించారు. వారు మాట్లాడుతూ మాధవమాల గ్రామంలో కళాకారులు తయారు చేస్తున్న కొయ్య బొమ్మలను దేశవ్యాప్తంగా గుర్తింపు పొందడానికి, మార్కెట్ ధర కంటే ఎక్కువ అమ్ముకోవడానికి జిఐ దోహదపడుతుందని, టూరిజం కూడా మెరుగుపడుతుందని తద్వారా యాత్రికులు, టూరిస్టులు వంటి వారు నేరుగా వచ్చి కొయ్య బొమ్మలను కొనేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఏపీలో ఇప్పటివరకు భౌగోళికంగా 18మాత్రమే గుర్తింపు పొందాయని, ఇప్పుడు మాధవమాల నుజిఐ గుర్తించాల్సిన ప్రతిపాదన చేయడానికి ఇక్కడకు రావడం జరిగిందని వారు తెలిపారు. జిఐ గుర్తింపు ద్వారా కళాకారుడు నేరుగా కొయ్య బొమ్మలను అమ్ముకోవచ్చునని తద్వారా ఆర్థికంగా ఎదగవచ్చునని అన్నారు. కార్యక్రమంలో బాలాజీ వుడ్ కార్వింగ్ సంస్థ ప్రమోటర్ కృష్ణమూర్తి, సంస్థ అధ్యక్షులు లోహనాథమాచారి, కార్యదర్శి రాజాచారి, కళాకారులు పాల్గొన్నారు.

అత్యాచారాన్ని ఖండిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన



ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: కేవీబీపురం మండల కేంద్రంలో ఉన్న ఆరోగ్య కేంద్రం వద్ద మంగళవారం ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ కలకత్తాలో చదువుకుంటున్న డాక్టర్ పని చేసే చోట దుండగులు హత్య చేసి చంపిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా మహిళలకు రాను రాను భద్రత తగ్గుతుందని అందువలన మహిళలు భయాందోళనలకు గురై అనుకున్న లక్ష్యానికి చేరలేకపోతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మహిళలకు రక్షణ చట్టాన్ని కల్పించి అన్ని స్థాయిల్లో లైంగిక వేధింపులు లేకుండా రక్షణ కల్పించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సరళ, మునెమ్మ, కల్పన, సుమ, రమణమ్మ, మంజుల పాల్గొన్నారు.

చెత్తను తొలగించే నాధుడే లేడా..



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పట్టణంలోని ప్రధాన నడిబొడ్డులో 16వ వార్డు వద్దనున్న ప్రభుత్వ బాలికల పాఠశాల, బాలికల జూనియర్ కళాశాలల పక్కనే చెత్త పేరుకుపోయి ఉంది. ప్రజలు నిత్యం తిరిగే వీధుల్లోనే మున్సిపల్ అధికారులు చెత్తకుండీలను తొలగించే చర్యలు చేపట్టకపోవడం వల్ల దోమలు ప్రబలి విష జ్వరాలతో ఆసుపత్రి పాలవుతున్నారు. వెంటనే చెత్తను తొలగించాలని సిపిఎం పార్టీ కార్యదర్శి ఆర్.వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన బాలికల పాఠశాల వద్ద కంపు కొడుతుంటే విద్యార్థులు ఎలా చదువుకోవాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శుభ్రం చేయించాలని కోరారు.

మెగా రక్తదాన శిబిరం



ప్రజాశక్తి-సూళ్లూరుపేట: ఇంటర్నేషనల్ క్లబ్ ఆదేశానుసారం వాసవి క్లబ్ సూళ్లూరుపేట, వనితా క్లబ్ సూళ్లూరుపేట వారి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నుంచి 7వ తేదీ వరకు జరుగు వాసవి వారోత్సవాల భాగంగా మంగళవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రతిభ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ జలదంకి విజయబాబు రెడ్డి, ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో కళాశాలలో దాదాపు 50మంది విద్యార్థులు రక్తదానం చేశారు. కార్యక్రమాన్ని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ శబరిస్ పర్యవేక్షణలో యాదుమతి ఇంటిగ్రేటెడ్ రూరల్ అండ్ అర్బన్ సొసైటీ వారి సహకారంతో సామాజిక కార్యకర్త హేమంత్ కుమార్ శర్మ పర్యవేక్షణలో విజయవంతం చేశారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ సాయిరాం, ప్రెసిడెంట్ అభిషేక్, కోశాధికారి శ్యామసుందర్, సభ్యులు గుర్రం ప్రసాద్, సభ్యులు పాల్గొన్నారు.

నేడు ఎస్వీయులో పుస్తక పరిచయ సభ

ప్రజాశక్తి-క్యాంపస్: ఎస్వీయూ తెలుగు అధ్యయన శాఖ, రాజ్య పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో "యద్దనపూడి సులోచనారాణి సాహిత్య వివేచన" పుస్తక పరిచయ సభను నిర్వహిస్తున్నట్లు సభ నిర్వాహకులు ఆచార్య పీసీ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథులుగా వర్సిటీ విసి ఆచార్య సిహెచ్ అప్పారావు, రచయిత్రి మాజీ మంత్రి గల్లా అరుణకుమారి, రిజిస్ట్రార్ ఆచార్య యం.భూపతి నాయుడు, ప్రధాన వక్తలుగా డాక్టర్ ఆర్ఎం ఉమామహేశ్వరరావు, ఆచార్య ఆర్.రాజేశ్వరమ్మ హాజరవుతున్నట్లు వెల్లడించారు. ఈ సభ అధ్యక్షులుగా ఆకాశవాణి పూర్వ సంచాలకులు డాక్టర్ నాగసూరి వేణుగోపాల్ వ్యవహరిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో కవులు, రచయితలు, విద్యార్థులు, పరిశోధకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచండి: డాక్టర్ రూప కుమార్



ప్రజాశక్తి-యర్రావారిపాళ్యం: వాతావరణంలో మార్పు రావడం వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రూప్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ డే కార్యక్రమం నిర్వహించారు. జిల్లా మలేరియా అధికారి రూప్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కాశి వడపోసిన నీరు తాగాలని చుట్టుపక్కల పరిసరాలు శుభ్రంగా ఉంచుకొని మురుగునూరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోకుండా మురుగునీరు నిల్వ ఉంచితే దానివల్ల సీజనల్ వ్యాధులైన డెంగు, చికెన్ గున్యా, మెదడు వాపు, టైఫాయిడ్, మలేరియా, బోదకాలు, లాంటి ప్రాణాంతకమైన వ్యాధులు సంక్రమిస్తాయని పేర్కొన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించి సీజన్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కలిగించాలని సూచించారు. కుష్టు వ్యాధిపై ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించి వ్యాధి యొక్క లక్షణాలు నివారణ మార్గాల గురించి ఫిజియోథెరపిస్ట్ వెంకటరమణ తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ లీనా కుమారి, డాక్టర్ కళ్యాణ్ కుమార్, డిప్యూటీ డెమో కిరణ్ కుమార్, ఎంపీహెచ్ఓ సిరాజుద్దీన్, హెల్త్ ఎడ్యుకేటెర్ కృష్ణమ్మ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఆర్టీసీ దుకాణాల బాడుగ నిర్ధారణ కోసం సర్వే

ప్రజాశక్తి-కోట: మండలంలోని ఆర్టీసీ దుకాణాల నెలసరి బాడుగ నిర్ధారణ కోసంగా ఎంపీడీవో భవాని ఆధ్వర్యంలో కమిటీ అధికారులు సర్వే చేయడం జరిగింది. మంగళవారం కోట ఆర్టీసీ దుకాణాల సమీపంలో ఉన్న దుకాణాలను క్షుణ్ణంగా సర్వే చేసి ఆయా దుకాణాలు ఏ విధంగా నెలసరి బాడుగ చెల్లిస్తున్నారో అధికారులు సర్వే చేసి షాపుల వారు చెల్లించుచున్న బాడుగులపై సమగ్ర విచారణ నిర్వహించారు. ప్రస్తుత లీజు దారులు కమిటీ అధికారులు నిర్ధారణ చేసిన అనంతరం కోట పంచాయితీకి చెందిన ఆర్టీసీ దుకాణాలకు నెలసరి బాడుగ నిర్ధారణ చేయడం జరుగుతుందని కమిటీ అధికారులు తెలిపారు. స్థానిక ఎంపీడీవో భవాని, కమిటీ అధికారులు అధ్యక్షులుగా ఎం.మనోహర్ గౌడ్, కన్వీనర్‌గా బి.శ్రీనివాసులు, సభ్యులుగా ఎమ్.ఎల్లయ్య, ఎమ్.వెంకటేశ్వర్లు, ఎస్.కిరణ్, ఉన్నారు.



'అభివృద్ధికి సహకరించండి'

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: తుడా పరిధిలోని గ్రామాల అభివృద్ధికి సహకరించాలని తుడా వీసీ ఎన్.మౌర్యను ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం తుడా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు సంబంధించి వీసీతో చర్చించారు.



భర్త తలతో పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయిన భార్యకు జీవితఖైదు

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: కట్టుకున్న భర్తను హత్య చేసిన కేసులో ప్రకాశం జిల్లా గిద్దలూరుకు చెందిన రేణిగుంట బుగ్గ వీధిలో కాపురం ఉంటున్న ఎస్.వసుంధరకు జీవిత ఖైదీ శిక్ష విధిస్తూ తిరుపతి 4వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి అర్చన తీర్పు చెప్పారు. కేసు వివరాల మేరకు 2022 జనవరి 20న ఉదయం 10గం.లకు తన భర్త తలను నరికి మొండెంను వేరు చేసి తలను ఓ ప్లాస్టిక్ కవర్‌లో పెట్టుకుని రేణిగుంట పోలీస్ స్టేషన్‌లో స్వయంగా లొంగిపోయింది. తన భర్త రవిచంద్ర సూరి తనను, మానసిక వైకల్యంతో బాధ పడుతున్న కుమారుడి బాగోగులు పట్టించుకోకుండా పర స్త్రీల వ్యామోహంతో తిరిగే వాడు. దీంతో భార్య భర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఈ నేపథ్యంలో భర్తను తానే స్వయంగా హత్య చేసినట్లు కోర్టు విచారణలో నేరం నిరూపణ కావడంతో నిందితురాలికి శిక్ష ఖరారు చేశారు. శిక్షతో పాటు రూ.1000 జరిమానా విధించారు. కేసు నిరూపణకు విశేష కృషి చేసిన రేణిగుంట పోలీసులకు, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు అభినందించారు.

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గారి కోర్టులో
HMOP.No. 47/2024

Between:-
Smt. Raavi Praveena @ Kabhampati Praveena [Maiden Name] ..... Petitioner
-VS-
Sri Raavi Ravi Varma .....Respondent

To:
రెస్పాండెంట్/ ప్రతివాది :-
Sri Raavi Ravi varma, S/o Venkataiah,
Hindu, aged about 55 years,
R/o Door No. 1-30, main Road
Balayapalle Village & Mandal,
Tirupathi District (Old Nellore District)

పై నెంబరు H.M.OP. No. 47/2024 దావాలో రెస్పాండెంట్ /ప్రతివాది అయిన మీరు పై కోర్టునుండి అనేక మార్లు నోటీసులు/సమన్లు పంపిననూ మీకు ముట్టక/ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సదరు దావా నందు నోటీసు/సమన్లు నిమిత్తము శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయటమైనది. వాయిదా 01-10-2024 వ తేదీ అయియున్నది. కావున మీరు పై దావా వాయిదా రోజు అనగా ది.01-10-2024 న ఉదయం గం॥ 10-30 ని॥ లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, మీ తరుపు లాయరు గారి ద్వారా గానీ హాజరై మీయొక్క ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షములో పిటిషన్ తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయటమైనది.
వాయిదా తేది: 01-10-2024.

కొడాలి నాగేశ్వరరావు,
వాది తరపు న్యాయవాది,
చిలకలూరిపేట,

పౌష్టికాహారంతోనే మంచి ఆరోగ్యం

- సీడీపీవో శాంతిదుర్గ



ప్రజాశక్తి -తొట్టంబేడు: పౌష్టికాహారంతో మంచి ఆరోగ్యం లభిస్తుందని శ్రీకాళహస్తి సీడీపీవో శాంతిదుర్గ చెప్పారు. తొట్టంబేడు మండలం రామచంద్రాపురంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాంతిదుర్గ హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా ఈ మాసోత్సవాలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ రాజేశ్వరి, అంగన్‌వాడీ కార్యకర్తలు సురేఖ, మునిలక్ష్మి, కౌసల్య, అర్చన, సహాయకురాలు జయమ్మ పాల్గొన్నారు.

గూడూరు టౌన్: పట్టణంలోని జనార్ధన్ రెడ్డి కాలనీ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులకు పౌష్టికాహారంపై సిడిపివో మెహబూబి అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ స్వరూప రాణి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు: టిడిపి

ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు అని గూడూరు టీడీపీ నాయకులు అన్నారు. మంగళవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. టీడీపీ సీనియర్ నాయకులు శీలం కిరణ్‌కుమార్, నెలబల్లి భాస్కర్ రెడ్డి, పులిమి శ్రీనివాసులు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ మెరిగ మురళీధర్ గూడూరు ఎమ్మెల్యేపై విమర్శలు చేయటం సబబు కాదన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. కార్యక్రమంలో నాయకులు చెంచు రామయ్య, ఇజ్రాయెల్, రహీమ్, శివకుమార్, మల్లికార్జున్ రెడ్డి, పట్టాభి రెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కోట: గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్‌పై ఆరోపణలు చేస్తే సహించేది లేదని కోట టీడీపీ మండలాధ్యక్షులు మద్దాలి సర్వోత్తమ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నివాసం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. గూడూరు ఎమ్మెల్యేపై ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో నాయకులు మోహన్ రెడ్డి, రఘు, వెంకట కృష్ణారెడ్డి, శ్రీనివాసులు, నాగూర్, కోటేశ్వరరావు, మురళి, చెంగల్ రావు, బాలసుబ్రమణ్యం, శ్రీనివాసులు పాల్గొన్నారు.

నిధుల స్వాహాపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి తాతయ్య గుంట పరిధిలో డ్వాక్రా సంఘం లీడర్గా కొనసాగిన ఇందిరా సంఘం సభ్యుల అనుమతి లేకనే బ్యాంకు నుంచి లోన్ పొంది నేడు ఐపి పెట్టిందనే సమచారం ఉందని, ఈమె నుండి స్వాహాకు గురి అయిన నిధులపై విచారణ చేసి సంఘం సభ్యులకు న్యాయం చేయాలని సుబ్రమణ్యం, వెంకటేశ్వర సంఘాలకు చెందిన సభ్యులు కవిత, వాణి, చంద్రకళ జిల్లా ఉన్నతాదికారులను కోరారు. మంగళవారం తిరుపతి ప్రెస్‌క్లబ్లో వారు మాట్లాడారు. గత రెండేళ్ళకు మునుపు తమ సంఘాల్లో లీడర్‌గా కొనసాగిన ఇందిరా అందరితో సఖ్యతగా ఉంటూ ఇంత దారుణానికి ఒడిగట్టిందన్నారు. సభ్యుల ప్రమేయం లేకుండా బ్యాంకు నుంచి పొందిన డబ్బుతో తన కుమారుడుని విదేశాలకు పంపిందని ఆరోపించారు.. మేము తీసుకోని లోన్లుకు డబ్బులు కట్టే పరిస్థితిని తీసుకోచ్చిన ఇందిరపై సమగ్ర విచారణ చేసి న్యాయం చేయాలని సంబందిత అదికారులకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సుబ్బలక్ష్మి, దేవి, పార్వతీ, వెంకటేశ్వరి పాల్గొన్నారు.



ఫోటోలు చూపుతున్న డ్వాక్రా సంఘాల సభ్యులు

స్వచ్ఛత పక్షోత్సవాలు ప్రారంభం



ప్రజాశక్తి-క్యాంపస్: స్వచ్ఛతా పఖ్వాడాను ప్రోత్సహించేందుకు జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో మంగళవారం సెల్ఫీ బూత్‌ను ప్రారంభించారు. పరిశుభ్రత, సుస్థిరతను అనే అంశం పైన విద్యార్థుల్లో అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. విసి ఆచార్య జిఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ వ్యక్తిగత, ప్రజారోగ్యాన్ని కాపాడుకోవడమే కాకుండా భావి తరాలకు పర్యావరణాన్ని పరిరక్షించడంలో కూడా పరిశుభ్రత ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

'వరద రాజకీయాలు మానుకో జగన్'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఐదేళ్ల కాలంలో విపత్కర పరిస్థితులలో బాధితుల సహాయార్థం తాడేపల్లి ప్యాలెస్ దాటి ఏనాడూ బయటకు రాని జగన్ రెడ్డి, ఈనాడు విజయవాడ వరదల విషయంలో చేస్తున్న వరద రాజకీయాలు మానుకోవాలని టీడీపీ బిసి విభాగం నాయకులు విమర్శించారు. అధికారంలో ఉన్నన్నాళ్ళు ప్యాలెస్‌లో కూర్చొని కబుర్లు చెప్పుకోవడం, బయటకు వెళ్ళాలంటే పచ్చని చెట్లు నరకడం, కొద్దిపాటి దూరానికి కూడా పరదాల మాటున ప్రయాణించడం, విపత్తులు సంభవించినప్పుడు విహంగ వీక్షణ చేసి ముసి ముసి నవ్వులు నవ్వుకుంటూ ఐదేళ్ల పాలనను ముగించిన జగన్ రెడ్డికి చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధిని శంకించే అర్హత లేదని విమర్శించారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న అతి భారీ వర్షాలకు మున్నేరు, బుడమేరు వంటి వాటికి చరిత్రలో ఎన్నడూ లేనంతగా వచ్చిన వరద ప్రవాహంతో అతలాకుతలమైన ప్రజలకు అండగా నిలబడి రేయింబవళ్ళు సహాయక చర్యలలో అవిశ్రాంతంగా పనిచేస్తున్న చంద్రబాబు ప్రభుత్వంపై వైసిపి నాయకులు చేస్తున్న చౌకబారు విమర్శలు వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని విమర్శించారు. మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్ రావు, బుజ్జి, కోట చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలి'

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: దోమ కాటు వలన డెంగీ, మలేరియా వంటి వ్యాధులు అధికమవుతున్నాయని ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని భాకరాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అలెగ్జాండర్ అన్నారు. కుష్టు, క్షయ నివారణ అధికారి డాక్టర్ శ్రీనివాసుల రెడ్డి ఆదేశాల మేరకు సీజనల్ వ్యాదులుపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఆశ డే సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పరిసరాలలో నీరు నిలువ లేకుండా చేసుకోవడం వలన దోమలు పుట్టకుండా చేసుకోగలమని, దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడు కోవడం, కిటికీలకు మెష్‌లు బిగించు కోవడం, వేపాకు పొగ వేసుకోవడం వంటివి చేసుకోవాలన్నారు. శరీరంపై స్పర్శ లేని మచ్చలు, పొడలు లావుగా మారిన నొప్పితో కూడిన నరాలు, బొడిపెలు నొప్పిలేని పుండ్లు, చెవి తమ్మెలు మందంగా మారి ఉండడం ముఖంపై నూనె రాసినట్లు జిడ్డుగా నిగనిగలాడే చర్మం ఉండడం మొదలైన లక్షణాలు ఉన్నట్లయితే కుష్టు వ్యాధి లక్షణాలుగా అనుమానించాలని వ్యాధి నిర్ధారణ కొరకు దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల్ని సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో ఫిజియో థెరపిస్ట్ వెంకటరమణ, డిప్యూటి డెమో కిరణ్‌కుమార్, సిహెచ్‌వో శేషుకుమారి, ఇతర సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

In the Court of the Principal Junior Civil Judge - Gudur
O. S. No. 279 of 2021

Eeriboyina Bhaskar .... Plaintiff
V/s
1. Meriga Nandakumar (died)
2. Meriga Narayanapriya, wife of late Nandakumar
3. Meriga Priyanka, daughter of late Nandakumar
4. Meriga Mounika, daughter of late Nandakumar
5. Meriga Tajas, Son of late Nandakumar 5th defendant being minor rep by 2nd defendant i.e. mother and natural guardian .... defendants

ప్రతివాదుల అడ్రస్సు
ఇన్కం టాక్స్ ఆఫీసు ఎదురుగా,
నరశింగరావుపేట, గూడూరు-524101.
తిరుపతి జిల్లా.

దావా నోటీసు

పై నెంబరు దావాలో మేరిగనందకుమార్ వాది పేరున ప్రామిసరి నోటు వ్రాయించి ఇచ్చినందున వాది పై నంబరు దావాను దాఖలు చేయడమైనది. దావా మధ్యకాలంలో నందకుమార్ గారు మరణించినందున సదరు దావాలో మిమ్ములను మేరిగనందకుమార్ వారసులుగా చేర్చి దావా తెచ్చి యున్నందున సదరు దావాపై మీకు ఆక్షేపణలు ఉన్న యెడల మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని వాయిదా తేది. 25-09-2024 న ఉదయం 10 గం॥లకు పై కోర్టులో హాజరై తెలుపు కోవలసినది. లేని యెడల మీ పరోక్షమున కోర్టు వారు తీర్మానించబడును.

ఇట్లు
సి. దయాకర్, బి.ఎ, బి.యల్.,
యన్. మస్తానయ్య, బి.కాం, బి.యల్.,
వాది తరపు న్యాయవాదులు, గూడూరు.

In the Court of the Principal Junior Civil Judge - Gudur
O. S. No. 37 of 2021

Parasa Venkatakrishnaiah .... Plaintiff
V/s
1. Meriga Nandakumar (died)
2. Meriga Narayanapriya, wife of late Nandakumar
3. Meriga Priyanka, daughter of late Nandakumar
4. Meriga Mounika, daughter of late Nandakumar
5. Meriga Tajas, Son of late Nandakumar 5th defendant being minor rep by 2nd defendant i.e. mother and natural guardian .... defendants

ప్రతివాదుల అడ్రస్సు
ఇన్కం టాక్స్ ఆఫీసు ఎదురుగా
నరశింగరావుపేట, గూడూరు-524101
తిరుపతి జిల్లా.

దావా నోటీసు

పై నెంబరు దావాలో మేరిగనందకుమార్ వాది పేరున ప్రామిసరి నోటు వ్రాయించి ఇచ్చినందున వాది పై నంబరు దావాను దాఖలు చేయడమైనది. దావా మధ్యకాలంలో నందకుమార్ గారు మరణించినందున సదరు దావాలో మిమ్ములను మేరిగనందకుమార్ వారసులుగా చేర్చి దావా తెచ్చి యున్నందున సదరు దావాపై మీకు ఆక్షేపణలు ఉన్న యెడల మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని వాయిదా తేది. 25-09-2024 న ఉదయం 10 గం॥లకు పై కోర్టులో హాజరై తెలుపు కోవలసినది. లేని యెడల మీ పరోక్షమున కోర్టు వారు తీర్మానించబడును.

ఇట్లు
సి. దయాకర్, బి.ఎ, బి.యల్.,
యన్. మస్తానయ్య, బి.కాం, బి.యల్.,
వాది తరపు న్యాయవాదులు, గూడూరు.

నోటు పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జనసేన ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. నాయకులు క్రాంతి, డిల్లిప్రసాద్, విష్ణు, కృష్ణ, నాగ్, విజయ్, సాయి, రాజేష్, దిలీప్, వినయ్ పాల్గొన్నారు.

'టీటీడీ ఆలయాలను అభివృద్ధి చేయాలి'

ప్రజాశక్తి-పిచ్చాటూరు: సత్యవేడులో గతవారం భూమి పూజ చేసిన టిటిడి కళ్యాణ మండపం పనులను సందర్శించాలని టిటిడి ఈవో శ్యామల రావును ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. మంగళవారం ఎమ్మెల్యే తిరుపతిలో ఈఓను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు ఆలయాల వద్ద అభివృద్ధి పనులకు సంబంధించి ఈవోతో చర్చించారు.

ఏడుగురు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక

ప్రజాశక్తి-కోట: మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఏడు మంది ఎంపికైనట్లు ఎంఈవోలు శైలజ, ధారా మస్తానయ్య తెలిపారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన నాగరాజు, శ్యామల, ప్రతాప్, మంజుల, శ్రీనివాసులు, షేక్ సహతాజ్ బేగం, ఎమ్.వెంకట్రావు ఎంపికైనట్లు పేర్కొన్నారు.

ఆదిమూలంపై ఆరోపణలు అవాస్తవం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంపై కెవిబిపురం మండలం శ్రీనివాసపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.మావిళ్ళయ్య ఆరోపణలు అవాస్తవమని రాయపేడు గ్రామస్థులు రమేష్ చటర్జీ తెలిపారు. మంగళవారం తిరుపతి ప్రెస్‌క్లబ్లో వారు మాట్లాడారు. కోర్టు పరిధిలో ఉన్న భూమి విషయంలో ఉద్దేశ్యపూర్వకంగా ఎమ్మెల్యే ఆదిమూలంకు ఆపాదించడం సరికాదన్నారు. సమావేశంలో ఏలుమలై, అశోక్, సురేష్, థామస్, శివలింగం, దొరస్వామి తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి

- సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండు చేస్తూ జాతీయ కమిటీ పిలుపు మేరకు ఈ నెల 5వ తేదీ గురువారం ఉదయం 10గంటలకు శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయం ఎదుట భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నా జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పి.మురళి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన మంగళవారం శ్రీకాళహస్తిలో గోడ పత్రికలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో గురవయ్య, గోపి, అయ్యప్ప, ముని, రుక్కు, బాబు రాజ్, గిరి పాల్గొన్నారు.

మృతుడు గోపి కుటుంబానికి జనసేన ఆర్థిక సహాయం



చెక్కును అందజేస్తున్న మదన్

ప్రజాశక్తి-రామచంద్రాపురం: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా ఫ్లెక్సీ కడుతూ విద్యుత్ షాక్‌తో మృతి చెందిన జనసైనికుడు బత్తల గోపి కుటుంబానికి తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తనయుడు ఆరణి మదన్ అనుపల్లిలో మంగళవారం రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందించారు. మంగళవారం జరిగిన బత్తల గోపి అంతిమ యాత్రలో పాల్గొన్న ఆయన గోపి పార్థవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గోపి తల్లితండ్రులకు జేఎంసి ట్రస్ట్ తరుపున తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తనయుడు మదన్, దేవర మనోహర్, ఆకేపాటి సుభాషిని, రాజారెడ్డిలు రూ.లక్ష చెక్ అందజేసి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

విజిలెన్స్ కౌన్సిల్ రాష్ట్ర వైస్ చైర్‌పర్సన్‌గా షీలా లోకనాథన్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): అవినీతి నిరోధక విజిలెన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర వైస్ చైర్మన్ గా డాక్టర్ షీలా లోక నాథన్ నియమితుల య్యారు. ఈ మేరకు సంస్థ జాతీయ చైర్మన్ డాక్టర్ ఎం.సామ్ ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. అవినీతి రహిత సమాజం, మహిళా సాధికారత కోసం వ్యూహాత్మక కార్యక్రమాలతో రాష్ట్ర వైస్ చైర్మన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. తన నియామకానికి సహకరించిన అవినీతి వ్యతిరేక, విజిలెన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జాతీయ చైర్మన్ డాక్టర్ ఎం.సామ్ ప్రకాష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ బలోపేతం కోసం సమాజ సంక్షేమంతో పాటు మహిళల అభ్యున్నతకి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.



షీలా లోకనాథన్

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి.నెం:73/2023
ఇన్
ఓ.ఎస్.నెం:11/2022

కనకా నాగేంద్ర .... డి.హెచ్.ఆర్
వర్సెస్
నరహరి వరలక్ష్మి .... జె.డి.ఆర్

టు,
నరహరి వరలక్ష్మి, భర్త: తమటం మల్లికార్జునరావు
వయసు: 54 సం॥, ప్రయివేటు ఎంప్లాయి, డోర్ నెం: 18-1-90/9/44, యశోద నగర్,
తిరుపతి సిటీ.

పై నెంబరు ఇ.పి.లో జె.డి.ఆర్‌కు ఆర్డర్ 21 రూల్ 54 సి.పి.సి. నోటీసులు జారీ చేయుటకు గాను కోర్టు వారు పేపరు ప్రకటన కొరకు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున తేదీ: 12-09-2024న ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా లేదా మీ వకీలు ద్వారా హాజరై పై కోర్టులో నీకు ఎలాంటి ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల నీ పరోక్షమందు కేసు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 12-09-2024
మార్కాపురం

ఇట్లు
గెల్లి చౌడేశ్వరరావు
అడ్వకేట్, మార్కాపురం.